క్లుప్తంగా

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ అనేక రకాల సేవలు అందిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లను క్రమబద్ధీకరించి, కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఆశా కార్యకర్తలకు పే-స్కేల్‌ను వర్తింపజేయాలన్నారు. ఆయనతోపాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, అంజయ్య, మహేందర్, పద్మ, స్వరూప, పుల్లయ్య, మారయ్య, రామయ్య ఉన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి : రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఏకమై తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్ కోరారు. సోమవారం కుంచమర్తిలో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఈ గ్రామసభలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కార్యదర్శి డి.నవీన్‌రెడ్డి, వార్డు సభ్యులు మన్నె మౌనిక, తవిటి భాగ్యమ్మ, ఎం.వీరస్వామి, పి.సుహాసిని, ఉగ్గం శ్రీను, ఏఎన్‌ఎం నాగరాణి, ఎఫ్‌ఏ ఎం.ఏడుకొండలు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా జీడి వెంకన్న



అర్వపల్లి : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జీడి వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు బీఎస్పీ కార్మిక విభాగం రాష్ట్ర ఇన్‌చార్జ్ చొల్లేటి మహేష్‌బాబు సోమవారం వెంకన్నను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా వెంకన్నను బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు చెర్కుపల్లి లక్ష్మణ్ అభినందించారు.

కొత్తపల్లి శివకుమార్ అరెస్టును ఖండించాలి

తుంగతుర్తి : సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేటలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా కొత్తపల్లి శివకుమార్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్యని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు బాణాల వెంకట్‌రెడ్డి, గొడ్డలి నర్సయ్య, బద్దం నారాయణరెడ్డి, శ్రీరాములు, వెంకట్‌రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్ర నిర్మాణం అద్భుతం


సూర్యక్షేత్రంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ మహదేవ్ కుటుంబీకులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్ర నిర్మాణం అద్భుతంగా ఉందని సుధాకర్ పీవీసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ మీలా మహదేవ్ అన్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే క్షేత్ర ఆవరణలో తమ కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించిన అన్నదాన సత్ర భవనాన్ని పరిశీలించారు. క్షేత్రం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం భక్తులకు అన్నదానం జరుగుతుందని చెప్పారు. క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో మహదేవ్ సతీమణి విజయలక్ష్మి, మీలా రవిశంకర్-పార్వతి దంపతులు, కుటుంబీకులు, అర్చకులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో 500మందికి అన్నదానం

అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని సూర్యక్షేత్రం వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్ రెడ్డి అన్నారు. తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో సోమవారం ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో 500మందికి అన్నదానం చేశారు. క్షేత్రం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నాటి నాగేశ్వర్‌రావు, కక్కిరేణి చంద్రశేఖర్, గుండా ప్రభాకర్, పటేల్ సుధాకర్‌రెడ్డి, బి.మధుసూదన్‌రెడ్డి, నర్సిరెడ్డి, సత్తయ్య, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

నడిగూడెం : మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రణబోతు హేమనాథ్‌రెడ్డి, రణబోతు జైదీప్‌రెడ్డి ఈనెల 1న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగాసన పోటీల్లో అండర్ 10 సంవత్సరాలు, అండర్ 12 సంవత్సరాల విభాగాల్లో ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

ఘనంగా గాంధీ జయంతి


తిరుమలగిరి : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొమ్మినేని స్రవంతి, తదితరులు


తుంగతుర్తి : ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కవిత


అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు

భానుపురి : జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని సూర్యాపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీ రోడ్డులోని గాంధీజీ విగ్రహానికి పలు సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.

తిరుమలగిరి : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మహేందర్, సిబ్బంది చిన్ని పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, శ్రీలత, సరిత, ప్రియలత, కోఆప్షన్ సభ్యుడు యాకుపాషా, కమిషనర్ దండు శ్రీనివాస్, సిబ్బంది ఖదీర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దండడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, ఐతె శ్రీనివాస్, భాస్కర్, కాలియా పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, బండరామారంలో తాటికొండ సీతయ్యలు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీతజయచంద్రారెడ్డి, ఏపీఓ క్రిష్ణ, రమేష్, పులుసు ఇందిర, ఉప్పలయ్య, వెంకన్న, సత్యనారాయణ, పులుసు వెంకటనారాయణ, యాదగిరి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్ కోరారు. సోమవారం గాంధీ


నూతనకల్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కళావతిసంజీవరెడ్డి

జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, ఏపీఓ సీహెచ్ ఉపేందర్, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి, సిబ్బంది మంజుల, యల్లమ్మ, పుష్ప పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వట్టిఖమ్మంపహాడ్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. పలు గ్రామ పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్,తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలెబోయిన నర్సయ్య యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నాగారం : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం నాగారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జి.శోభారాణి, వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈటూరులో గాంధీ జయంతిని పురస్కరించుకొని జీపీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధార


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య, ఏపీఓ రవి, కూరం వెంకన్న, పేరాల యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, చీదెళ్ల, లింగాల గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, వావిళ్ల రమేష్‌గౌడ్, ఎంపీటీసీ కొండేటి పవన్, ఏపీఓ రవి, ఇంద్రసేనారావు, రాధాకృష్ణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏపీఓ గుండు వెంకన్న, నదీమ్, తీగల సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి..

నూతనకల్ : మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, బాణాల సుదర్శన్ రెడ్డి, బత్తుల నాగమల్లు పాల్గొన్నారు.


నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ జి.శోభారాణి


పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ


మద్దిరాల ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర

కేటీఆర్ సభ సైడ్‌లైట్స్


కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న జగదీష్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ / భానుపురి : ఉదయం 11.05 నిమిషాలకు హెలికాప్టర్‌లో సూర్యాపేటకు చేరుకున్న కేటీఆర్‌కు మంత్రి జగదీష్‌రెడ్డి స్వాగతం పలికారు.

- అక్కడి నుంచి నేరుగా పాత కలెక్టరేట్ వద్ద ఐటీ హబ్‌ను కేటీఆర్ మంత్రి జగదీష్ రెడ్డితో కలిసి 11.35 నిమిషాలకు ప్రారంభించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
- 12.02 నిమిషాలకు ఐటీ హబ్‌లోని పలు కంపెనీలను సందర్శించి యాజమాన్యం, ఉద్యోగులతో ముచ్చటించారు.
- అక్కడి నుంచి జమ్మిగడ్డలో నూతనంగా నిర్మించిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను 12.22గంటలకు ప్రారంభించారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు, సూర్యాపేట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు వాటర్ పైప్ లైన్, ధోబీ ఘాట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్, మహిళా కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించారు.
- 12.36 నిమిషాలకు కొత్త బస్టాండ్ వద్దకు చేరుకుని భారీ ర్యాలీతో సూర్యాపేట పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ప్రజలకు అభివాదం చేసుకుంటూ 1.21 నిమిషాలకు సభాస్థలికి చేరుకున్నారు.
- 1.55 నిమిషాలకు మంత్రి కేటీఆర్ తన ప్రసంగాన్ని మొదలుపెట్టి 35 నిమిషాలపాటు అభివృద్ధిని వివరిస్తూ.. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ తీరును ఎండగట్టారు.
- 2.35కి సభాస్థలి నుంచి మంత్రి క్యాంపు కార్యాలయానికి కేటీఆర్ చేరుకున్నారు. అక్కడ భోజనం చేశారు.
- అక్కడి నుంచి హెలీప్యాడ్‌కు 2.55కి చేరుకున్న కేటీఆర్ నల్లగొండకు మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి వెళ్లారు.


జమ్మిగడ్డలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు


ఐటీ హబ్ ఉద్యోగులతో ముచ్చటిస్తున్న కేటీఆర్


దళితబంధు లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి


సభాస్థలికి ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలు

యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

చివ్వెంల : యువత గాంధీజీ అడుగు జాడల్లో నడవాలని సూర్యాపేట జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలను ఆరోగ్య వివరాలు, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. క్షణికావేశంలో ఘర్షణలు పడి జైలుపాలు కావద్దని సూచించారు. దీనివల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సమాజంలో మంచి ప్రవర్తన కలిగి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, బొల్లెద్దు వెంటకరత్నం, పెండెం శ్రీవాణి, వెంకట్ రెడ్డి, మారపాక వెంకన్న, జైలు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

భానుపురి : సూర్యాపేట పరిధిలోని క్రేసారం సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో దివ్యాంగులకు 55 ఇళ్లను కేటా యించడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ నయీం మాట్లాడారు. కార్యక్రమంలో సాగర్‌నాయక్, వల్లపు లింగయ్య, జానయ్య, మల్సూర్, అర్షియ, సుప్రీమ్, ఫరీద్, ఉపేంద్ర, జాని, శంకర్, శమీమ్, రవి, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న సూర్యాపేటలోని మినీ ట్యాంక్ బండ్ దగ్గర నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ


దుస్తులతో పారిశుధ్య కార్మికులు

తిరుమలగిరి : నిత్యం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిశుభ్రతకు, హరితహారానికి పాటు పడే సిబ్బందికి దుస్తుల పంపిణీ హర్షణీయమని జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో దాత రిటైర్డ్ పీడీ రెహమాన్‌అలీ సహకారంతో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ కందుకూరు లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణ్‌ను పూలమాలలు, శాలువాతో దాత సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సుదర్శన్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సారంగుల నర్సయ్య, సంకెపల్లి విఠల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బన్నరి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షుడు మద్దూరి రాములు, ఉపాధ్యక్షుడు వంగాల నర్సయ్య, సంకేపల్లి సత్తిరెడ్డి, దామోదర్‌రెడ్డి, కొముల్లి రాంరెడ్డి, జి.వెంకటేశ్వరరావు, కె.కుమారస్వామి, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం


లింగయ్యను సన్మానిస్తున్న మంత్రి

చివ్వెంల : జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సూర్యాపేటకు చెందిన సీనియర్ న్యాయవాది కొంపెల్లి లింగయ్యను క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి గుంటకండ జగదీష్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, న్యాయవాదులు ఉమాపతి, శ్రీనివాస్ నాయుడు, పాటి నాగిరెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, మీలా రమేష్ పాల్గొన్నారు.

నిరుపేదలకు రూ.5లక్షల వైద్యసేవలు


సమావేశంలో పాల్గొన్న అడివెంల గ్రామస్తులు

అర్వపల్లి : ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద ప్రజలు రూ.5లక్షల వరకు వైద్యసేవలు పొందవచ్చని మండల ఆరోగ్యమిత్ర శ్రీరంగం రమేష్ కోరారు. సోమవారం అడివెంల, కుంచమర్తి గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్‌పై జరిగిన అవగాహన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ ఆయుష్మాన్ భారత్ ద్వారా ఒక కుటుంబం ఏడాదికి రూ.5లక్షల వైద్యసేవలు పొందవచ్చని తెలిపారు. ఆహార భద్రతకార్డు ఉన్న ప్రతి కుటుంబం ఆయుష్మాన్ భారత్ ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయించుకున్నవారు ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు పొందాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 1673 రకాల వ్యాధులకు వైద్యం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల వివరాల పోస్టర్లను ప్రదర్శించారు.

పంచాయతీ కార్యాలయంలో ఆందోళన


పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని, అనర్హులను పథకంలో చేర్చారని సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలువురు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించాల్సి ఉంది. ఈ విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు గృహలక్ష్మి పథకంలో అనర్హులను కేటాయించారని ఆరోపిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రశ్నించేందుకు వెళ్లారు. కానీ ప్రజాప్రతినిధులు సభకు రాలేదు. దీంతో కార్యాలయానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు జాబితాలో అనర్హుల పేర్లు ఎలా ఉంటాయని నిలదీశారు. ఒకదశలో పంచాయతీ కార్యదర్శిని నిర్బంధించే ప్రయత్నం చేయగా.. కొందరు స్థానికులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌ను వివరణ కోరగా ఇంటింటి సర్వే చేసి నివేదిక ఇచ్చామని, ఈ జాబితా ఎంపికలో తమ జోక్యం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాతాకుల వెంకన్న, నీలం కృష్ణ, మల్లయ్య, జోర్క లింగయ్య, ముల్కలపల్లి మైసమ్మ, చిలువేరు శ్రీను, పాపయ్య, దాసరి మల్సూర్, లింగ మల్లమ్మ తదితరులు ఉన్నారు.

రైతులకు రూ.199లకే రూ.3లక్షల ప్రమాద బీమా

అర్వపల్లి : రైతులకు ఏటా కేవలం రూ.199 ప్రీమియం చెల్లిస్తే రూ.3లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు అర్వపల్లిలోని మన గ్రోమోర్ కంపెనీ మేనేజర్ ఆకారపు కృష్ణ తెలిపారు. సోమవారం రైతులకు స్థానిక మన గ్రోమార్ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.199 చెల్లించి రైతులు బాండ్‌పేపర్ పొందవచ్చని చెప్పారు. పాముకాటు, రోడ్డు ప్రమాదం, విద్యుదాఘాతం, పిడుగుపాటులకు గురై మృతిచెందిన రైతులకు ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. ఇతర వివరాలకు రైతులు 8374448695 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మన గ్రోమోర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

4న గౌడ జన హక్కుల పోరాట సభ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిరాల : ఈ నెల 4న జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగే గౌడ జన హక్కుల పోరాట సమితి సభను విజయవంతం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు కన్న వీరన్నగౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆ సంఘం జిల్లా కోశాధికారి తొన్నుకూరి అశోక్, నియోజకవర్గ అధ్యక్షుడు గుండ్ల నాగయ్య సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లారపు క్రిష్ణా, ఉపాధ్యక్షులుగా మోడెం వెంకన్న, తాళ్లపెల్లి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా రేసు వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా తాందారి ప్రతాప్, కార్యదర్శులుగా చామకూరి లింగయ్య, అనంతుల చంద్రయ్య, బత్తిని నర్సయ్య, గుండగాని వెంకన్న, కన్న నాగన్నతోపాటు మరికొంత మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తీగల వెంకన్నగౌడ్, చామకూరి రామచంద్రు, చామకూరి మల్లయ్య, కాశయ్య, ఉపేందర్, చంద్రయ్య, రమేష్, వెంకన్న, శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు పోరాడేది కేవీపీఎస్


కేవీపీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : దళితుల హక్కుల పరిరక్షణ, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడేది కేవీపీఎస్ అని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మినీ ట్యాంక్ బండ్ దగ్గర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ నెల 9వ తేదీ వరకు వాడవాడలా కేవీపీఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇరుగు రమణ, సుందర్, విజయ్, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, సాయికిరణ్, సాయిరాం, మహేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆమరణ నిరాహార దీక్ష

చివ్వెంల : దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత దివ్యాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం చివ్వెంల మండల పరిధిలోని గుంపుల గ్రామంలో ఒక రోజు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్, కొ ల్లూరి ఈదయ్య, పేర్ల సోమయ్య, మున్న మధుసూదన్, గోగుల శేఖర్ రెడ్డి, గోపిరెడ్డి మదన్‌మోహన్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న దివ్యాంగులు

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి

కోదాడ : ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలని, తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి రాబోతుందని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారి వెంట నిర్వహించిన గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇవ్వనున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. సబ్బండ వర్గాల సంక్షేమం ఈ ఆరు గ్యారెంటీలతో సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, పారా సీతయ్య, యాదగిరి, కాంపాటి శ్రీనివాస్, గరిణె శ్రీధర్, బాగ్దాద్, బాజాన్, సైదిబాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లు

నాగారం : హైదరాబాద్‌లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో జరిగే ఫొటో ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫొటోగ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఫొటో ఎక్స్‌పో ఎగ్జిబిషన్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొదిల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బండారు లాలు, మండల అధ్యక్షుడు బొబ్బలి మహేష్, కోశాధికారి తరాల కృష్ణ, ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్, మురళి, స్వామి పాల్గొన్నారు.